


నవభూమి
జిల్లా అనుబంధం
20 డిసెంబర్,2024 శుక్రవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in


## సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అధికారులు

# సంసిద్ధం కావాలి



**బాపట్ల – నవభూమి:** సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. యువ ఓటర్ల నమోదుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సాధారణ జనాభాకు ఓటర్ల జాబితా నిష్పత్తిని సరి చూసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో లింగ బేధం పరిశీలించాలని, ఆరోగ్యకరమైన నిష్పత్తి ఉండాలన్నారు. 57,034 మంది యువతీ యువకులు ఓటు హక్కు లేకుండా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించిన అంశంపై ఆయన ఆరా తీశారు. కళాశాలలు మాత్రమే గాకుండా వివిధ రంగాలలో యువతీ యువకుల ఓటు హక్కుపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ వృత్తుల్లో ఉండే వారిని సైతం గుర్తించి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతేడాది ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుంచి ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల వరకు రెండు లక్షల 14 వేల 267 దరఖాస్తులు అందాయన్నారు. అందులో 1,801 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా మిగిలినవన్నీ పరిష్కరించామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తదుపరి అభ్యంతరాల స్వీకరణ సమయంలో 2,391 దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 1,328 దరఖాస్తులు పరిష్కరించగా, 1,063 పెండింగ్ లో ఉండడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 24వ తేదీలోగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నేటికీ మృత ఓటర్లు 1,116 తొలగించాల్సి ఉందన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడంలో అద్దంకి, పర్చూరు నియోజకవర్గ అధికారుల పనితీరు మెరుగుపడలేదన్నారు. ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ కు సంబంధించిన విధి నిర్వహణలో నిర్లిప్తంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు హక్కుకు ఆధార్ కార్డుల అనుసంధానం ప్రక్రియ కేవలం 83 శాతమే ఉండడం ఏమిటని ఆరా తీశారు. ప్రతి ఓటు కార్డునకు ఆధార్ అనుసంధానించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో నమోదైన ప్రతి అర్జీని అధికారులు పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. నాణ్యతా ప్రమాణాలతో పరిష్కారం చూపినప్పుడే పౌరుల సంతృప్తి స్థాయి నూరు శాతానికి పెరుగుతుందన్నారు. జనవరిలో రెవిన్యూ రీజనల్ సదస్సు ఉంటుందన్నారు. ఆ సమయానికి రెవెన్యూ సమస్యలు పెండింగ్ లో ఉండరాదని స్పష్టం చేశారు. రీజనల్ సదస్సుకు సమాయత్తం కావాలని చెప్పారు. భూ ఆక్రమణలు, సేకరణపై వచ్చిన నూతన చట్టాన్ని రెవిన్యూ అధికారులు అవపాశం పట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాకలెక్టర్ జె వెంకటమురళి**



## చంద్రబాబుతో వక్ఫ్ బోర్డ్ చైర్మన్

# అబ్దుల్ అజీజ్ భేటీ

**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)::**ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పురపాలకశాఖ మంత్రి నారాయణతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు నాయుడుతో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ నిర్వహణ, తదితర కీలక అంశాలపై అబ్దుల్ అజీజ్ చంద్రబాబుతో చర్చించారు. వక్ఫ్ బోర్డ్ నిర్వహణ తో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అబ్దుల్ అజీజ్ కు చంద్రబాబు సూచించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మంత్రులు పొంగూరు నారాయణ,ఆనం రామనారాయణ రెడ్డి,ఎన్ ఎం డీ ఫరూక్ లతో భేటీ అయ్యారు.



## నుడా ప్రతిష్టను పెంచేందుకు అధికారులు

# సహకరించాలి

- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడి
- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లేఔట్లను గుర్తిస్తాం
- నుడా వైస్ చైర్మన్ సూర్య తేజ



**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)::**నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతిష్ట పెరిగేలా పనిచేసేందుకు అధికారులందరూ సహకరించాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ సూర్య తేజ ఆధ్వర్యంలో అధికారులతో నుడా చైర్మన్ కోటంరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు.. నుడా పరిధిలో గతంలో చేపట్టిన పనులు పెండింగ్లో ఉన్నాయని,వాటిని మంత్రి నారాయణ సహకారంతో పూర్తి చేయాలన్నారు. ఆర్థిక సంవత్సర లక్ష్యాలను చేరుకునేందుకు ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ నక్లెస్ రోడ్, పార్కుల అభివృద్ధివంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... నగర పౌరులందరూ ఐ లవ్ నెల్లూరు అనేలా సింహపురి కి కొత్త అందాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ సూచనలు సలహాలతో నుడా పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నుడా ప్రతిష్ట పెంచేలా పనిచేయడమే తన లక్ష్యం అన్నారు. అనంతరం నుడా వైస్ చైర్మన్ సూర్య తేజ మాట్లాడుతూ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్పొరేషన్ ప్రజలు కోరుకునే సేవలన్నిటిని వారికి నుడా ద్వారా అందజేస్తామన్నారు. అక్రమ లేఔట్ లపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించామని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లేవట్లను గుర్తిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో నుడా అధికారులు పాల్గొన్నారు.



## చల్ల చింతలపూడిలో ముగిసిన సెమీ క్రిస్మస్ వేడుకలు

**క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు**

**పాస్టర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు**







**దెందులూరు డిసెంబర్ 19 నవభూమి** క్రిస్మస్ అంటే అందరికీ మేలు చేయడం క్రిస్మస్ అంటే మంచికి మారుపేరు క్రిస్మస్ అంటే ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఇబ్బందులు వచ్చిన నీతి న్యాయం వైపు మాత్రమే ఉండడమే క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రముఖ దైవజనులు పాస్టర్ జాషువా అన్నారు. గురువారం రాత్రి దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రముఖ దైవజనులు. పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించారు. యువ పాస్టర్లు వేగివాడ. కన్నాపురం. సీతంపేట తదితర గ్రామాల్లో దేవుని సువార్త ప్రకటిస్తున్న యువ దైవజనులు సరిపల్లి సునీల్. సుజరాజ్ పాల్ అందరి ఆరోగ్యం కోసం గ్రామస్తుల కొరకు సంఘం కొరకు ప్రజలందరి అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు చిన్నారుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు క్రైస్తవుని గేయాలను పాడారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



### న్యాయమ కళాశాలకు క్యాడ్బరీ కంపెనీ

# క్రీడా పనిముట్లు అందజేత





**దెందులూరు డిసెంబర్ 19 నవభూమి** వ్యాయామ విద్య కళాశాల గోపన్నపాలెం నందు క్యాడ్బరీ కంపెనీ వారు కళాశాలకు 5 లక్షల 70 వేల రూపాయల విలువ కలిగిన అనేక రకములైన క్రీడా పరికరాలు ఉచితంగా అందజేయడం జరిగినదని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతానియల్ తెలిపారు. కార్యక్రమంలో క్యాడ్బరీ కంపెనీ మేనేజర్ శ్రీ రాజేష్ రామచంద్రన్ మరియు అసిస్టెంట్ మేనేజర్ రవీంద్ర. తణుకు రేంజ్ అసిస్టెంట్ మేనేజర్ విజయ్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బాబు లక్ష్మణ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ ప్రభుత్వ విద్య కళాశాల కమిటీ చైర్మన్ పూజారి శ్రీనివాసరావు. వైస్ చైర్మన్ కొండేటి హనుమంతు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ నతనియల్ చేతుల మీదుగా అందించడం జరిగినది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు హాజరై కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ సందర్భంగా క్యాడ్బరీ కంపెనీ మేనేజర్ కి కళాశాల తరఫున డాక్టర్. నతానియల్ ప్రిన్సిపల్ , కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్స్ విద్యార్థులు కలసి మేనేజర్ గారైన రాజేష్ రామచంద్రన్ కు ఘనంగా సత్కరించడం జరిగింది. నిలకో కంపెనీ గ్రామ కళాశాలకు టేబుల్ టెన్నిస్ బోర్డ్. లాంగ్ జంప్ బ్యాట్స్ అదుర్స్ డిస్క్ త్రో .షాప్ కుట్. వాలీబాల్



ఫుట్బాల్ త్రో బాల్ వివిధ క్రీడల యొక్క నెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. మాజీ ఎంపీటీసీ కొలంటి లక్ష్మీ భవాని ప్రసాద్. బొర్ర చందు. చమ్మళ్లమూడి రాము. బజారు గణేష్. ఏనుగు కేబుల్ శీను. తదితరులు ఉన్నారు

### సౌత్‌యూనివర్సిటీ అమెరికా సహాయంతో

# సెమిక్రిస్టమస్ వేడుకలు

- హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్, ఎక్సెల్ల ఎడ్యుకేషన్ అధినేత
- అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అరసవిల్లి అరవింద్






**దెందులూరు** అయితే ఈ నెల 25న క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఏలూరు లో కొవ్వలి, దెందులూరు, అమ్మపాలెం మరియు వేగవరం లాంటి అనేక ప్రాంతాలలో గల గ్రేస్ బాప్తిసం చర్చిలో అరసవిల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సెమి క్రిస్మస్ లో భాగంగా క్రిస్టియన్ కుటుంబాలకు అవసరమగు నిత్యావసర సరుకులను మరియు స్త్రీలకు చీరలను అందించి చర్చి నందు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ప్రెసిడెంట్ అరసవిల్లి అరవింద్ తమ చుట్టూ ఉన్న సమాజానికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందించాలని ఇంకా ఎలాంటి అనేక సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలనీ తపించి ఒక మంచి సేవ దృక్పథం కలిగిన వ్యక్తి అని ఈ ట్రస్ట్ స్థాపించినప్పటినుండి ఎన్నో సేవ కార్యక్రమాలు, ఎన్నో ఆర్థిక పరమైన సహాయాలు అందించి అనేక వేలమంది ప్రజల్లో మరియు వందల మంది కుటుంబాలలలో నిజమైన వెలుగులు నింపారని మరియు ఇతరులకు సేవ అందించే విషయంలో అది ఎలాంటిదైనా సరే ఎప్పుడు వెనకడుగు వేయొద్దు అని తమ ట్రస్ట్ సభ్యులకు పిలుపునిచ్చినట్టుగా తెలియజేసారు. చర్చి పాస్టర్ రాజేష్ జాన్ రత్నం ఆధ్వర్యంలో బియ్యం. కందిపప్పు. నూని. దుస్తులను అందజేశారు

## అయ్యప్పరాజు గూడెంలో వైభవంగా క్రిస్మస్ సంతోషం అనే కార్యక్రమం

### పాస్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 19 నవభూమి** సిరిసంపదలు కోట్ల రూపాయలు ఉన్న ఏసుక్రీస్తుని యందు భయభక్తులు లేకపోయినా ఆరాధన లేకపోయినా వారు పేదవారు అని దైవజనులు ప్రగతిపురం కాలనీ లో దేవుని సేవ చేసే పాస్టర్ డి రవి కుమార్ అన్నారు. అయ్యప్ప రాజు గూడెం శివారు ప్రగతిపురం కాలనీలో పాస్టర్ డి రవి కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప రాజు గూడెం గ్రామంలోని యాదవ్ ల పేటలో క్రిస్మస్ ఆనందం అనే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవజనులు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన దైవ జనులు పాస్టర్ ఎం రాజు పాల్గొని సంగస్తుల కొరకు రోగుల కొరకు విద్యార్థుల కొరకు రైతులు మహిళలు అన్ని రకాల ప్రజల కొరకు వారి ఆరోగ్యం కొరకు పాస్టర్ డి రవి కుమార్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యందు భయభక్తులు కలిగి ఏసుక్రీస్తు నామాన్ని బలపరచడానికి ప్రతి ఒక్కరు ప్రార్థన పరులై ఉండాలని కోరారు ఈ క్రిస్మస్ ఆనందం అనే కార్యక్రమంలో యేసుక్రీస్తు ఆరాధన పరులు క్రైస్తవులు యువత విద్యార్థులు సంఘ పెద్దలు కంచర్ల చంద్రారావు. పలువురు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు

అంబేద్కర్ పై హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

## దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆలపాటి డిమాండ్

### దేశ హోం మంత్రి ఇలా మాట్లాడటం సిగ్గుచేటు



**దెందులూరు .డిసెంబర్ 19 నవభూమి** ప్రపంచ మేధావి. భారతరత్న. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచితంగా వ్యాఖ్యలు చేసిన భారత దేశ హోం మంత్రి అమిత్ షా వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి డిమాండ్ చేశారు. గురువారం మందారులోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భారతదేశ పటిష్టత అభివృద్ధి ఐక్యత భవిష్యత్తు లక్ష్యంతో భారత రాజ్యాంగాన్ని రచిస్తే నేడు భారతదేశ హోం మంత్రి రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేయడం యావత్ భారతదేశానికి అవమానకరమన్నారు. అన్ని వర్గాల నుంచి ఉద్యమాలు నిరసనలు ర్యాలీలు ఉధృతం కాకముందే హోం మంత్రి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలన్నారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలకు మేరకు భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తామని ఆలపాటి నరసింహా మూర్తి అన్నారు.

### వర్గీకరణ ఏకసభ్య కమిటీ 22 మండలాల మాల నాయకులు

# వ్యతిరేకంగా వినతులు





**కాకినాడ నవభూమి** కాకినాడ కలెక్టర్ ఆఫీస్ నందు వర్గీకరణపై రాష్ట్రప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిషన్ ఎదుట డా,, బి,, ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గల 22 మండలాల మాల ప్రతినిధులతో కలిసివెళ్లి వర్గీకరణపై ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిషన్ రాజ్యాంగ విరుద్ధమని, కమిషన్ వెంటనే రద్దుచేసి, ముందు కులగనన చేపట్టి ఏ కులం వాళ్ళు ఎంతమంది వున్నారో లెక్క తెల్చాకే వర్గీకరణపై రాజ్యాంగబద్ధంగా 341ఆర్టికల్ పై పార్లమెంట్ లో చర్చ జరిపి మెజారిటీ సభ్యులు మరియు రాష్ట్రపతి ఆమోదంతో ముందుకు వెళ్లాలని అలా కానీ పక్షంలో మేము ప్రజా ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా గార్కి తెలియజేయడం జరిగింది. వర్గీకరణ అనేది మాల, మాదిగలను విడదీసే రాజకీయ కుట్ర అని, వర్గీకరణ నిలిపేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉద్యమ సంఘాలను కలుపుకుని, గ్రామ, గ్రామాన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి వర్గీకరణ అడ్డుకుంటామని కమిషన్ ముందు దళిత ఐక్య వేదిక పెద్దలు తెగేసి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు, ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, గొల్లపల్లి డేవిడ్ రాజు, నెల్లి లక్ష్మీపతి, బడుగు జేమ్స్ పాల్, దుక్కిపాటి సత్యనారాయణ, రవ్వా నాగభూషణం, చింతా రాజబాబు, బత్తుల మురళీకృష్ణ,బొంతు మనిరాజు, కప్పల శ్రీధర్ మొ,, వారు పాల్గొన్నారు.

### పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా అన్ని

# చెరువులకు నీరందించండి

- ధర్మవరంలో అన్నిచెరువులకు నీరుఅందించాలని శ్రీరామ్ విజ్ఞప్తి
- పీఏబీఆర్ అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- కాల్వల్లో నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచన
- పీఏబీఆర్, హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే సునీత సమీక్ష

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 19 నవభూమి** పీఏబీఆర్ కుడి కాలువ పరిధిలోని అన్ని చెరువులకు నీరు అందించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తో కలసి పీఏబీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీఏబీఆర్ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ అబ్దుల్ షమీ, డీఈలు, ఏఈలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పీఏబీఆర్ కుడికాలువ పరిధిలో ఎన్ని చెరువులకు నీరందించాలి.. ఇప్పుడు ఆ మార్గంలో కాల్వ పరిస్థితి ఏంటన్నది ఆరా తీశారు. ఇప్పటికే కొన్ని చెరువులకు వర్షాల వలన నీరు చేరిందని, హంద్రీనీవా ద్వారా మరికొన్ని చెరువులకు నీరు అందిందని అధికారులు వివరించారు. మిగిలిన చెరువులకు నీరు అందించాల్సి ఉందని చెప్పారు. ఈ ఏడాది హెచ్చెల్సీ, హంద్రీనీవా ద్వారా నీరు పూర్తి స్థాయిలో వస్తున్న నేపథ్యంలో అన్ని చెరువులు నింపాలని ఎమ్మెల్యే సునీత అన్నారు. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో చాలా చెరువులకు నీరందడం లేదన్నారు. ముఖ్యంగా తాడిమర్రి మండలంలోని చివరి ప్రాంతంలో ఉన్న చెరువులకు నీరు అందక.. ఆ ప్రాంతంలో పంటలన్నీ ఎండిపోతున్నాయన్నారు. అందుకే చివరి చెరువు నుంచి నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని చెరువుల్లో నీరు ఉన్న నేపథ్యంలో ఈసారి ఏ ఒక్క ప్రాంతానికి అన్యాయం జరగకూడదన్నారు. ఎక్కడా నీటి వృథా లేకుండా చూసుకోవాలన్నారు. అన్ని చెరువులకు 50శాతానికి తగ్గకుండా నీరు అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. తాడిమర్రి మండలం అగ్రహారం నుంచే చెరువులకు నీరందిస్తామని స్పష్టం చేశారు..అర్హులైన అందరికీ ఇళ్లు ఉండాలి.. ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల గురించి అధికారులను ఆరా తీశారు. ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారిలో చాలా చోట్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని.. అలాగే కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. అయితే అందులో అంతా అర్హులే ఉన్నారా.. లేక అనర్హులకు ఇచ్చారా అన్న అంశాల గురించి కూడా ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఇంకా ఇళ్లు లేని లబ్ధిదారులు వివరాలు సేకరించాలని.. అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేయించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత అన్నారు....



## ట్రూలైట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు






**దెందులూరు . డిసెంబర్ 19 నవభూమి** దెందులూరు ట్రూ లైట్ చర్చిలో పాస్టర్ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగావిచ్చేసిన దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ ను చర్చి పాస్టర్ పల్లి విశాల్ ఓబద్య క్రిస్మస్ కేకును కట్ చేసి సంఘస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ పల్లి విశాల్ ఓబద్య క్రిస్మస్ సందేశాన్నిస్తూ యేసయ్య ప్రేమను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు యేసయ్యను పరిశుద్ధత ప్రేమను కలిగి ఆరాధించాలన్నారు మానవుల పాపాలను పరిరక్షించడానికి యేసయ్య భూవికి వచ్చారన్నారు ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన నిరంతర ప్రార్థన ప్రేమ సేవాభావంతో జీవించాలని అన్నారు. వేడుకల్లో ఎంపీటీసీ శేషారత్నం పాస్టర్ బెంజిమెన్ చిన్న మోషే డేనియల్ చంద్రశేఖర్ సంఘస్తులు విభజనలు చెన్నార్లు హాజరయ్యారు. అనంతరం పాస్టర్ విశాల్ ను సంగస్తులు సర్పంచ్ ఘనంగా సత్కరించారు

## స్వామి వివేకానంద యోగా ఆశ్రమ ఆధ్వర్యంలో రోగులకు రక్తదానం

**అమలాపురం .డిసెంబర్19.(నవభూమి ప్రతినిధి)** స్వామి వివేకానంద యోగ ఆశ్రమం వారు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై కాకినాడ గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న పరమట శేషగిరి కి. రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఇద్దరు గర్భిణీ స్త్రీలకు రాజోలు గవర్నమెంట్ హాస్పిటల్ లో అలాగే అంబాజీపేట మిస్సమ్మ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులకు రక్తదానం ఎం సుధాకర్ కార్తీక్ ఎల్ దుర్గా టి అనిల్ ఏ శ్రీనివాస్ నాయుడు వెంకట్రామ నాయుడు మరియు యువతర యువ సైన్యం నుంచి యువకులు రక్తదానం ఇచ్చి వాళ్ల ప్రాణాల కాపాడారని. ఇప్పటివరకు మా సంస్థ ద్వారా సుమారు 20 వేల మందికి రక్తదానం చేసి ప్రాణాలు పోసారని యోగ గురువు ఆయుర్వేద ఫిజియోథెరపీ డాక్టర్ జి ఎం యోగ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .



### పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు

# నూతన వస్త్రాల పంపిణీ

◆ **పదివేలకి పైగా క్రిస్మస్ కిట్స్ అందజేసిన అరవింద్ అరసవిల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**




**దెందులూరు.డిసెంబరు 19 నవభూమి** క్రిస్మస్ పండుగ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్, ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ అధినేత, అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అరసవిల్లి అరవింద్ ఆధ్వర్యంలో సౌత్ యూనివర్సిటీ (యుఎస్ఏ) సహకారంతో సెమీ క్రిస్టమస్ వేడుకలు జిల్లాలోని దెందులూరు మండల కొవ్వలి, దెందులూరు, అమ్మపాలెం, వేగవరం గ్రామాల్లోని గల చర్చిలలోగురువారం ఉదయం అరసవిల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు క్రిస్టియన్ కుటుంబాలకు అవసరమగు నిత్యావసర సరుకులను మరియు స్త్రీలకు చీరలను పంపిణీ చేశారు.ముందుగా ఆయా చర్చిల నందు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ప్రెసిడెంట్ అరసవిల్లి అరవింద్ తమ చుట్టూ ఉన్న సమాజానికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందించాలని ఇంకా ఎలాంటి అనేక సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని తపించి ఒక మంచి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అని ఆయన చేస్తున్న సేవలను వివరించారు. ఈ ట్రస్ట్ స్థాపించినప్పటినుండి ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో ఆర్థిక పరమైన సహాయాలు అందించి అనేక వేలమంది ప్రజల్లో మరియు వందల మంది కుటుంబాలలలో నిజమైన వెలుగులు నింపారని, ఇతరులకు సేవ అందించే విషయంలో అది ఎలాంటిదైనా సరే ఎప్పుడు వెనకడుగు వేయొద్దు అని తమ ట్రస్ట్ సభ్యులకు పిలుపునిచ్చినట్టుగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పలువురు చర్చి ఫాదర్స్, పేద కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు

# అనుమతులను మంజూరు చేయాలి

◆ **అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**






**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జీఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.గోల్డ్,ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. ఒక నెలలోగా గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు ముందుకు రావాలని,లేకుంటే రద్దు చేసేందుకు చర్యలు చేపడ్తామన్నారు. ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటుకు కోట్లాది రూపాయలు కేటాయించిందని,క్లస్టర్లు మంజూరైన నిర్వాహకులు కూడా ప్రత్యేక శ్రద్ధతో ముందుకొచ్చి ప్రభుత్వానికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాంను అమలు చేస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.చిన్న,మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు.లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ సమన్వయంతో ఒక మెగా క్యాంపును ఏర్పాటుచేసి రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, అన్ని పత్రాలు సరిగా వున్న పరిశ్రమల యజమానులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,ఎపిఐఐసి జడ్ఎం శేఖర్‌రెడ్డి,డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి,ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్,డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు నాగరాజకుమారి,గంగాభవాని, ఇరిగేషన్ ఎస్‌ఈ దేశ్‌నాయక్,డిటిసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి,ఒమ్మిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లను ప్రతిరోజు పర్యవేక్షించండి

**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను సచివాలయ మహిళా ప్రొటెక్షన్, ఆమెనిటీస్ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు.హారనాథపురం కూడలిలోని అన్న క్యాంటీన్ ను అదనపు కమిషనర్ గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లో క్యాంటీన్ ప్రజలకు అందుతున్న భోజన నాణ్యత,తాగునీరు, వంటశాల నిర్వహణ తదితర అంశాలను అదనపు కమిషనర్ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజు తనిఖీ చేసి నాణ్యత,మోతాదు తదితర అంశాలను క్రమం తప్పకుండా, క్రుణంగా పరిశీలించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు.

**అదనపు కమిషనర్ నందన్**



# 59 కులాల ఎస్సీ వర్గీకరణ జనాభా ప్రతిపాదన వర్గీకరణ చెయ్యాలి ఎమ్మార్పీఎస్ డిమాండ్



**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము నందు ఎస్సీ వర్గీకరణ కోసం నియమించిన వన్ మాన్ కమిషన్ చైర్మన్ గారైనటువంటి గౌరవ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా గారికి ఉప్పలగుప్తం మండలం నుండి ఏదైతే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఉన్నదో అదేవిధంగా త్వరలోనే ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం వారి వారి వాటాలను దక్కే విధంగా చేయాలని విజ్ఞప్తి చేసి వినతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు మాదిగ మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పలివెల రాంబాబు మాదిగ అమలాపురం నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వంగలపూడి నరసింహమూర్తి మాదిగ మరియు సవరపు బాబులు కొల్లి కృష్ణ నవ్వుంద్రు శ్రీను లంక వెంకటేష్ సవరపు చిరంజీవి లంక జీవరత్నం లంక మోసే వంగలపూడి ప్రవీణ్ సవరపు నందు సత్తాల వీర నాగరాజు మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



**అనంత పురం డిసెంబర్ 19 నవభూమి** ఉమ్మడి అనంతపురం జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్సిపిపార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి , చైర్ పర్సన్ తో కలసి మాట్లాడారు, జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని. ఉమ్మడి అనంతపురము జిల్లాలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టాలని వారికి జగన్ మోహన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, పార్టీ సీనియర్ నేతలతో పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండారు

**మాడుగుల డిసెంబర్ 19 నవభూమి** మండలం లోని సిఎం సహాయ నిధి కింద ఇద్దరు భాదిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అందజేశారు. మాడుగుల గ్రామానికి చెందిన షేక్ సుల్తాన్‌కి రూ.3,77,900 , వంటర్లపాలెం గ్రామానికి చెందిన రమేష్ కుటుంబానికి రూ.99,790 మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం సాయంత్రం పంచాయితీ రాజ్ గృహం లో ఎమ్మెల్యే చేతులు మీదుగా భాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో

# నిలపడానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల – నవభూమి:** జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అంశాలపై జిల్లా అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం దిశగా ప్రభుత్వంఅడుగులు వేస్తుందని ఆయన అన్నారు. అధికారులందరు ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని ఆయన చెప్పారు. ఇందుకోసం శాఖల వారీగా సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేదిశగా అధికారులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పాఠశాలలో తప్పకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడానికి డివిజన్ ,స్థాయి మండల స్థాయి గ్రామస్థాయిలో అధికారులతో సమావేశాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సౌకర్యాల కొరకు అవసరమైన పనులకు నిధులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. జిల్లాకు ప్రభుత్వం మంజూరు చేసిన 15 రెసిడెన్షియల్ స్కూల్స్ లో 62 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆయన ఆదేశించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులన్నీ కూడా టెండర్ల దశ పూర్తి చేసుకొని పనులు ప్రారంభించాలన్నారు. పనులు ప్రారంభించకుండా ఉన్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీలు చేపట్టాలని ఆయన అధికారులు ఆదేశించారు. సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలన్నారు. వసతి గృహాల్లో ప్రథమ చికిత్సల బాక్సులను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సంక్షేమ వసతి గృహాలకు సమీపాల్లో 104 వాహనాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాలకు అవసరమైన ప్రహరీ గోడలను జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు మంజూరు చేసిన ఎన్ఎస్ఎఫ్ డి సి రుణాలను రికవరీ చేయడానికి అధికార బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చర్మకారులను గుర్తించడానికి సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖతోపాటు మిగిలిన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ మంజూరు చేసిన పథకాలను జనవరి నాటికి ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు వాటికి కావలసిన సమగ్ర ప్రణాళికలు తయారుచేసి నివేదిక తీసుకురావాలని ఆయన చెప్పారు. బీసీ స్టడీ సర్కిల్లో విద్యార్థులను నమోదు శాతం పెంచాలని ఎక్కువ శాతం మంది స్టడీ సర్కిల్ కి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను సక్రమంగా అందించడానికి తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఆడపిల్లల శాతం పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సామూహిక సీమంతాలు, అక్షరభ్యాసం తదితర కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలోని అంగన్ వాడి కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ సౌకర్య%శీ% కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అక్రమ మద్యం గంజాయి రవాణా, జిల్లాలో అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో బెల్ట్ షాపులు ఉండకూడదని, ఎక్కడైనా ఉన్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులను ఆయన హెచ్చరించారు. జిల్లాలో జల జీవన మిషన్ కింద అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడానికి ప్రతిపాదన తయారు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరు చేసిన పనులన్నీ కూడా సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరి%శీ%డెంట్ దేవదత్తు పాల్గొన్నారు.

# ప్రజలు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని నల్లమోతువారిపాలెం సెగ్మెంట్‌లోని కొత్తనందాయపాలెం పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామ స్థాయి రెవిన్యూ సదస్సులో,కర్లపాలెం తహశీల్దార్ సుందరమ్మ,సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డిలతో కలిసి ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. అవగాహనా రాహిత్యం వలన రెవిన్యూ సదస్సుకు గ్రామ ప్రజల స్పందన నిరాశాజనకంగా ఉందన్నారు. గ్రామ స్థాయిలలో పెద్ద పెద్ద అధికారులతో ఏర్పాటు చేస్తున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు కూడా బాధ్యతగా సద్వినియోగం చేసుకొంటే గ్రామ స్థాయిలలో ఉన్న అన్ని రెవిన్యూ సమస్యలను తీర్చుకోవచ్చున్నారు. రెవిన్యూ సదస్సులో లబ్ధిదారులకు రెవిన్యూ సంబంధిత ధ్రువ పత్రాలను ఎమ్మార్వోతో కలిసి అందజేశారు. రెవిన్యూ సమస్యలపై గ్రామస్తులు వినతి పత్రాలను సర్పంచ్,ఎంపీటీసీల సమక్షంలో తహశీల్దార్ సుందరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,మాజీ సర్పంచ్ రావి రాంబాబు రెడ్డి,కృష్ణా రెడ్డి,శ్రీనివాస రెడ్డి తదితురులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

### భారీగా తరలివచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు

### క్రేన్ సహాయంతో అంబికా కు గజమాలతో సత్కరింపు







**అనంతపురం బ్యూరో డిసెంబర్ 19 నవభూమి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలోని ఎంపీ నివాసం వద్ద కూటమి ప్రభుత్వ నాయకులు, పార్టీ శ్రేణులు, నగర ప్రజలు భారీగా తరలివచ్చి తమ అభిమాన నేత అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా గురువారం జరిగాయి.అంబికా ఫౌండేషన్వ్ఆధ్వర్యంలో ఈ వేడుకలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం లో సుమారు 500 మంది వైద్య సేవలు పొందగా, ఉచిత రక్తదాన శిబిరంలో కూడా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శిబిరాలు అనేక మందికి నూతన ఆశను అందించాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, అంబికా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా బొకేలు కాకుండా, నోట్బుక్లు, పెన్నులు, స్వీట్స్, పండ్లు తీసుకొని వచ్చి తమ అభిమాన నేత పార్లమెంట్ సభ్యులు అంబికా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి పట్ల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోద కొండమ్మకు 10 వేల రూపాయల విరాళంగా అందజేత

**మాడుగుల డిసెంబర్ 19 నవభూమి** మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామం లో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ 10 వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు. గ్రామానికి చెందిన బూరే అప్పారావు మాధవి లత దంపతులు అమ్మవారికి 10 వేల రూపాయలను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , జాజీ మొగ్గల చిరంజీవి , పోతిన జగదీష్ , కలిమి గోపాల్ , ముమ్మిన రమణ బాబు , చింతా వెంకట నరసయ్య , పడాల అప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన

◆ దళిత బహుజన ముస్లిం ప్రజా సంఘాల ఖండన

**మేదరమెట్ల, డిసెంబర్ 19 (నవభూమి)** భారత రాజ్యాంగ నిర్మాత పితామహుడు పై పార్లమెంటులో కేంద్రం హెూం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై అనుచితంగా వ్యంగ్యంగా మతోన్మాద ముసుగులో రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగుతూ ప్రజాస్వామ్యంపై దాడికి నిదర్శనమే ఈ వ్యాఖ్యలు అని బుధవారం మెదరమెట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన ముస్లిం ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచంలోని అత్యున్నత విధానపరమైన రాజ్యాంగాన్ని భిన్న దృక్పథాలతో సాంప్రదాయాన్ని కులాలు మతాలను గౌరవించే విధంగా రాజ్యాంగం రూపొందించబడిన తీరు ఎంతో ఉన్నతమైనదని దీనిని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానకరమైన వ్యంగ్య వ్యాఖ్యలతో జాతికి కేంద్ర హెూం శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ముస్లిం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పఠాన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రపంచంలోనే అతి గొప్పదైన భారతదేశానికి లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించిన జ్ఞానిపై అజ్ఞానంగా మాట్లాడడం జాతీయాహంకారానికి గొడ్డలి పెట్టు అని అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరు సెక్యులర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దేశంలో అనేక సాంప్రదాయాలు కులాలు మతాలను కలుపుతూ వారి వారి వ్యక్తిత్వ రక్షణకు భద్రతకు ఎంతో సుదీర్ఘమైన ఆలోచనలతో రచనలు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరం అన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి అమిత్ షా జాతికి క్షమాపణ చెబుతూ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, బీసీ సంఘం నాయకులు గోలి రమణబాబు,దాసరి చిన్న, జ్యోతి రమేష్, కట్టా కార్తీక్, యోహన్, సతీష్, మాణిక్యరావు, దాసరి పార్థసారథి, దర్గా భాష, మహేష్, మోహన్ రావు, తదితర ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.





## కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేసి

# క్షమాపణ చెప్పాలి

**బాపట్ల – నవభూమి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై దేశ అత్యున్నత,అతి పవిత్రమైన పార్లమెంట్ సాక్షిగా ఆయనపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తక్షణమే పదవికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు.అంబేద్కర్‌ను ఆయన రచించిన రాజ్యాంగాన్ని అవమానించిన హెూం మంత్రి అమిత్ షాపై దేశ ద్రోహం కేసు పెట్టాలని అంబేద్కర్‌ను అవమనపరుస్తూ ఆయన మాట్లాడిన మాటలును తీవ్రంగా ఖండిచారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అమిత్ షా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని తక్షణమే క్షమాపణ చెప్పాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే వారు చట్టసభలకు ఎన్నికయ్యారని తెలిపారు.మాకు చదువుకునేహక్కు కల్పించి రిజర్వేషన్లు ఇచ్చి మాకు అన్నం పెట్టింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు.చట్టసభల్లో రాజ్యాంగాన్ని గురించి,ప్రజా సమస్యల గురించి మాట్లాడాలని,మతాల గురించి,దేవుళ్ళ గురించి కాదన్నారు.కట్టు కథలు అభూత కల్పనలు ద్వారానే బిజెపి,ఆర్ఎస్ఎస్ అధికారంలోకి వచ్చాయని తెలిపారు.బిజెపి ఆర్ఎస్ఎస్‌లు ఎప్పుడూ కూడా అంబేద్కర్ పట్ల గౌరవభావం లేదన్నారు. వారు ఎప్పుడు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల విషయంలో కూడా సానుకూల దృక్పథం కలిగి ఉండలేదన్నారు.అందువల్లే కార్పోరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్నారు.అమిత్ షా బీజేపీ వెంటనే స్పందించి దేశప్రజలకు అంబేద్కర్ వాదులకు పార్లమెంటు ఎదుటనే క్షమాపణ చెప్పాలన్నారు.ఉద్యోగాలు చేసుకునే హక్కు కల్పించి వార్డుమెంబర్, కౌన్సిలర్,సర్పంచ్, మున్సిపల్‌చైర్మన్‌కార్పొరేషన్,మేయర్ పదవులు, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలు ఎంఎల్ఏ ఎంపీ ముఖ్యమంత్రిపదవులు కల్పించరన్నారు.దళిత ప్రజలు,బహుజన ప్రజలు,మైనారిటీ ప్రజలు, సెక్యులర్‌ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయ వాదులు,అంబేడ్కర్ వాదులు,అన్ని వర్గాల ప్రజలు అందరూ గమనించాలన్నారు. హెూం మంత్రి అమిత్ షాపై ఎస్సీ,ఎస్టీ,యాక్ట్ దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,సిపిఐకార్యదర్శి జెల్డి శ్రీధర్,కాంగ్రెస్ నాయకులు దోనపూడి రవి,నవతరం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కరిముల్లా,బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం ఏలియా,ఏపూర్ జోసెఫ్,గోవాతోటి,జైపాల్,దగ్గుమల్లి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన
- జాతికి అమిత్ షా క్షమాపణ చెప్పాలి
- మోకాళ్ళ పై కూర్చొని వినూత్నంగా నిరసన
- షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు





**ఒంగోలు, డిసెంబర్ 19 (నవ భూమి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో నిన్నటి రోజు కేంద్ర హెూంశాఖ మాత్యులు అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటాలను కాంగ్రెస్ పార్టీ జెండాలను చేబుని పెద్ద ఎత్తున మోక్కాళ్ళ మీద కూర్చొని నిరసన తెలియజేశారు. బి.జె.పి హటావో! దేశ్ కు బచావో, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి, కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షా ను తొలగించాలి అని నినదిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ, భారతదేశం పట్ల భారత రాజ్యాంగం పట్ల బిజెపికి, అమిత్ షాకు, మోడీకి గౌరవం లేదని అలాగే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల నమ్మకం లేదని అందువల్లనే మాటిమాటికి అంబేద్కర్ని దూషిస్తూ మాట్లాడటం బిజెపి వారికి ఫ్యాషన్ అయిందని ఇది చాలా దుర్మార్గమని అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అలాగే అతనిని కేంద్ర మంత్రివర్గం నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల ఆది నుంచి బిజెపి వాళ్లు వివక్ష చూపుతున్నారని భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారని అది సమంజసం కాదని అమిత్ షా నిన్న రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను తిరిగి వెనక్కి తీసుకోవాలని భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ కైపు వెంకటకృష్ణారెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేష్ రాజ్, కొండేపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీపతి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, %చీూఖ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్,జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శ రవి,పార్టీ సీనియర్ నాయకులు , దళిత ఉద్యమ నేత విజయేంద్ర బహుజన్,%ూచీ% పాడు నియోజకవర్గ సెల్ అధ్యక్షులు పులిపాటి రాఘవలు. నాగులుప్పలపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లూరి రమేష్, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్లా జిల్లాని, షేక్ భాష, షేక్ నాయబ్ రసూల్, సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, షేక్ వలి, అంకబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిపురం కాలనీలో వైభవంగా క్రిస్మస్ సంతోషం (ఆనందం) అనే కార్యక్రమం

### దైవజనులు రెవరెండ్ జాషువా ప్రత్యేక ప్రార్థనలు





**దెందులూరు డిసెంబర్ 19 నవభూమి** పాపాత్ములను కాపాడేందుకు యేసుక్రీస్తు జన్మించారని ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తుని స్తుతిస్తూ ఉండాలని దైవజనులు ప్రగతిపురం కాలనీ కు చెందిన దేవుని సేవ చేసే పాస్టర్ డి రవి కుమార్ అన్నారు. ప్రగతిపురం కాలనీలో పాస్టర్ డి రవి కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంతోషం అనే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవజనులు కామవరపుకోట గ్రామానికి చెందిన దైవ జనులు పాస్టర్ టీ. పి. జాషువా పాల్గొని సంగస్తుల కొరకు రోగుల కొరకు విద్యార్థుల కొరకు రైతులు మహిళలు అన్ని రకాల ప్రజల కొరకు వారి ఆరోగ్యం కొరకు పాస్టర్ డి రవి కుమార్ తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో ప్రగతిపురం గ్రామస్తుల కొరకు ప్రత్యేక స్తుతి ఆరాధన ప్రార్ధన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యందు భయభక్తులు కలిగి ఏసుక్రీస్తు నామాన్ని బలపరచడానికి ప్రతి ఒక్కరు ప్రార్ధన పరులై ఉండాలని కోరారు ఈ క్రిస్మస్ ఆనందం అనే కార్యక్రమంలో యేసుక్రీస్తు ఆరాధన పరులు క్రైస్తవులు యువత విద్యార్థులు సంగస్తులు పలువురు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా

### కామిరెడ్డి నరసింహారావు (నాని) నియామకం





**దెందులూరు డిసెంబర్ 19 నవ భూమి** దెందులూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరామవరం గ్రామ సర్పంచ్ కామిరెడ్డి నరసింహారావు ( నాని) ని ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన కామిరెడ్డి నాని సోషల్ మీడియాలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి దెందులూరు నియోజకవర్గం లో బలోపేతానికి కృషి చేస్తానని నాని అన్నారు.

## అనంత వైసిపి నేతలతో మాజీ ముఖ్యమంత్రి

# వైయస్ జగన్మోహన్ రెడ్డి సమావేశం

- వైసిపి మాజీ ఎమ్మెల్యేలకు,మాజీ ప్రజాప్రతినిధులకు సూచించిన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి
- అనంతపురం, సత్య సాయి జిల్లాలలో వైసీపీ పార్టీని బలోపేతం చేయండి
- భవిష్యత్తు కార్యచరణ గురించి నేతలకు దిశా నిర్దేశం



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 19** అనంతపురం , శ్రీ సత్య సాయి జిల్లా మాజీ ఎమ్మెల్యేలతో, మాజీ ప్రజా ప్రతినిధులతో, జడ్పీ చైర్ పర్సన్, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు తో మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఆరు నెలలు పూర్తి అయిందని ఇచ్చిన హామీ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేదు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాక మునుపు ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారని అందులో ఎన్నో అంశాలను పొందుపరిచారని అయితే సూపర్ సిక్స్ పథకం అమలు చేస్తామని చెప్పి ప్రస్తుతం కేవలం వృద్ధుల, వికలాంగుల, వితంతువుల పింఛన్లు మాత్రమే అందజేస్తున్నారని అన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లా వైసిపి మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ఆ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో అందరూ సమిష్టిగా పనిచేసి వైసీపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు సైనికుల్ల పనిచేయడానికి సిద్ధం కావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డిమాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మెట్టు గోవింద రెడ్డి మాజీమంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివా రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జులు ఉమామహేశ్వర నాయుడు, ఎం వీరాంజనేయులు, కదిరి మక్బూల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సురేష్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

### అందరి సహకారంతో ఆర్టీసీని ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తా

### నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

### ఆర్టీసీ సిటీ బస్ సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యేలు,ఆర్టీసీ జోనల్ చైర్మన్





**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)** చిరకాల మిత్రుడు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ గా నియమితులై స్వల్పకాలంలోనే తన ఊరు సమీప ప్రాంతాలకు ఆర్టీసీ సిటీ సర్వీసును ప్రారంభించడం శుభ పరిణామమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.నెల్లూరు అయ్యప్ప గుడి నుండి అల్లిపురం నరుకూరు వయా చిన్న చెరుకు ఆర్టీసీ సిటీ సర్వీస్ బస్సును ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,ఆర్టీసీ అధికారులతో కలిసి నూతన ఆర్టీసీ సిటీ బస్సును ప్రారంభించారు.అనంతరం ఆర్టీసీ సిటీ బస్సులో ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని శాసనసభ్యులు,మంత్రులు అందరి సహకారంతో నెల్లూరు ఆర్టీసీని ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నెల్లూరు నగరానికి అతి సమీపంలోని పై గ్రామ ప్రజలు చిరకాల వాంఛ నేడు తీరిందని ఆయన సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు డిపో మేనేజర్ మురళిబాబు, వెంకటేశ్వరరావు,శివకేష్ యాదవ్,మురళీకృష్ణ, ధర్మతేజ,తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగణి ఆధ్వర్యంలో నెల రోజులు తిరుప్పావై

**మాడుగుల డిసెంబర్ 19 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో ధనుర్మాస పురస్కరించుకుని నెల రోజులు పాటు వికాస తరంగని మహిళా సంఘం ఆధ్వర్యంలో తిరుప్పావై ,విష్ణు సహస్ర పారాయణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు గ్రామం లోని వేణు గోపాల స్వామి వారి ఆలయం లో తిరుప్పావై , విష్ణు సహస్ర పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.ధనుర్మాసంలో ఈ తిరుప్పావై పటించడం దేవునికి దగ్గర అవ్వడమేనని వారు అన్నారు.ప్రతి రోజూ ఉదయం 5.30 నిమిషాలకు ఈ కార్యక్రమం మొదలై , సుమారు గంటన్నర పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాక్షాయణి ఇన్ ఫ్రా,డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఘనంగా రెండో వార్షికోత్సవ వేడుకలు






**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)** నెల్లూరు నగరంలోని స్థానిక జిపిఆర్ గ్రాండ్ నందు కాక్షాయిని ఇన్ ఫ్రా డెవలపర్స్ రెండవ వార్షికోత్సవ వేడుకలు నెల్లూరు నగరంలోని జిపిఆర్ కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాక్షాయిని సంస్థ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు చేతుల మీదుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థాపించిన రెండు సంవత్సరాల్లోనే నెల్లూరులో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కాక్షాయిని సంస్థల పని చేసే ప్రతిఒక్కరి సమిష్టి కృషి వల్ల తమ సంస్థ విజయవంతమైందన్నారు. రాబోయే జనవరి నెలలో తమ సంస్థ నుంచి మూడు వెంచర్ల ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థలోని విక్రయదారులు, మేనేజర్లు,టీం లీడర్లను సన్మానించారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు పరిసర ప్రాంతాల నుంచి కస్టమర్లు అభిమానులు హాజరయ్యారు. వార్షికోత్సవ వేడుకలు అనంతరం నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్లను కాక్షాయిని అధినేత మల్లికార్జున నాయుడు ఆవిష్కరించారు.

# రిజిస్ట్రేషన్ శాఖకు సమగ్ర సమాచారం అందించండి

### అదనపు కమిషనర్ నందన్

**నెల్లూరు,డిసెంబర్ 19,(నవభూమి)**::రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ ల శాఖ ఐ.జి.ఆర్.ఎస్. వెబ్సైటు లో నమోదు చేసేందుకు అవసరమైన సమగ్ర వివరాలను ఆ శాఖకు అందించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు.కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం సిబ్బంది తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇంటి నెంబర్లు, ఎరియాలు డివిజన్ల వారీగా ప్రణాళికాబద్ధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేసేందుకు అవసరమైన పూర్తి వివరాలను అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు జిల్లా రిజిస్టర్ హరివర్మ సబ్ రిజిస్టర్ సింహాద్రి నాయుడు రెవెన్యూ అధికారి ఇనాయతుల్ల, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,పరిపాలనా కార్యదర్శులు పాల్గొన్నారు.





# మీ భూమి మీ హక్కు

### మీ భూమి మీ హక్కు రైతు రక్షణ కూటమి ప్రభుత్వం ధ్యేయం



**కుక్కునూరు నవభమి డిసెంబర్ 19 :-** మండలంలో తొండిపాక గ్రామంలో కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలో రైతులు వారి భూమి హక్కు పేరు మార్పు సమస్యలు, విక్రయం మ్యూటేషన్, భూ విస్తీర్ణంలో తేడాలు తదితర అంశాలు రైతుల వినతి పత్రం రూపంలో ఈ రెవిన్యూ సదస్సు ముందు ఉంచారు. కానీ కుక్కునూరు మండలంలో గత 7 సంవత్సరాల నుండి వెబ్ ల్యాండ్ నిలిపి వెయ్యడం వాళ్ల ప్రస్తుతం కూడా ఎటువంటి చేర్పులు మార్పులు జరగవు అని తెలుసుకొని రైతులు నిరాశ చెందారు. స్థానిక తహసీల్దార్ కె.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మీ భూమి మీ హక్కు మీరైతుల రక్షణ సమస్యలు కోసం మీ వద్దకే మమ్మల్ని పంపిందని కానీ ఇక్కడ వెబ్ ల్యాండ్ సమస్య ఉంది అని అందుకు అనుగుణంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని త్వరలో వెబ్ ల్యాండ్ ఓపెన్ చేసి సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి. బుజ్జి బాబు, వ్యవసాయ అధికారి బాలాజీ, మండల సర్వేయర్ మధుసుధన్ స్థానిక సర్పంచ్ గద్ద రాజేశ్వరి, ఎంపీటీసీ వంక రమణ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్నబాబు, తాండ్ర రవి ప్రసాద్, నూకల వినోద్, కుక్కునూరు సీతారామయ్య, ఆవుల శ్రీను, షేక్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి అభివృద్ధికి సహకరించండి

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్ :అమరావతి

**అద్దంకి, డిసెంబర్ 19 (నవభూమి)** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమయ్యారు. అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధిపై మంత్రి నారాయణతో చర్చించారు. అద్దంకి మిని బైపాస్ కు నిధులు కేటాయించాలని మంత్రి నారాయణను కోరారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్.ఎస్.పీ కెనాల్ కు ఇరువైపులా మిని బైపాస్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని పురపాలక మంత్రి నారాయణని కోరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీనితో పాటు అద్దంకి పట్టణంలో వీధి దీపాలకు, సీసీ రోడ్ల నిర్మాణానికి, ఇతర బ్యూటిఫికేషన్ పనుల కోసం సరిపడా నిధులను కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు.

